## క్లుప్తంగా

### సీఎం, ఎమ్మెల్యే మళ్లీ విజయం సాధించాలి



మహిళలకు ప్లేటు, పసుపు, కుంకుమ అందిస్తున్న దృశ్యం

**ప్రొద్దుటూరు** : సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తిరిగి రెండో సారి, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డి మూడో సారి విజయం సాధించాలని స్థానిక ఎర్రన్నకొట్టాలుకు చెందిన వైఎస్సార్‌సీపీ అభిమాని పెద్దయ్య పెద్దమ్మతల్లి ఆలయంలో 101 టెంకాయలు కొట్టి పూజలు చేశారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్, 6వ వార్డు కౌన్సిలర్ వై.జయంతి, వార్డు ఇన్‌చార్జి వంగా సురేష్‌కుమార్ చేతుల మీదుగా మహిళలకు ప్లేటు, పసుపు, కుంకుమను అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు డ్రైవర్ కొట్టాల సుబ్బరాయుడు, అభిమానులు పాల్గొన్నారు.

### క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రొద్దుటూరు** : మండలంలోని దొరసానిపల్లె జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య (ఎస్‌టీఎఫ్) రూపొందించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు యాదవ్, ప్రధానోపాధ్యాయులు కొండారెడ్డి, గుర్రప్ప, ఎస్టీఎఫ్ నాయకులు హరిరామ కృష్ణ, శివరామయ్య, లక్ష్మీ చౌడయ్య, సంపూర్ణ, సాయిలక్ష్మి, రెడ్డి రాణి, యాసిన్, పెంచలయ్య, నాగేంద్ర, స్వప్న, సుధ తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీజే ఆధ్వర్యంలో..**




**ప్రొద్దుటూరు కల్చరల్** : ప్రొద్దుటూరులో ఎంపీజే ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్లను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నజీర్ అహ్మద్ ఆవిష్కరించారు. డిప్యూటీ తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి, ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి సలీం, జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణాధ్యక్షుడు హుస్సేన్ బాషా, కార్యదర్శి అస్లం, సహాయ కార్యదర్శి రవి, సభ్యులు ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

**ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ నేతృత్వంలో..**



**ప్రొద్దుటూరు క్రైం** : ప్రొద్దుటూరు తాలుకా ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ 2024 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎన్జీఓ కార్యాలయంలో అధ్యక్షుడు కేజే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ గీతా పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఎన్జీఓ కార్యదర్శి రామసుబ్బయ్య, కోశాధికారి ప్రమీల, వైస్ ప్రెసిడెంట్ జయంతికుమారి, మధు, శివ, సంధ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి ప్రభంజనరెడ్డి, జాయింట్ సెక్రటరి సుబ్బారెడ్డి, మహిళా విభాగం సెక్రటరీ సంధ్యారాణి, చైర్మన్ జయమ్మ, కన్వీనర్ సుజాత, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

**పోరుమామిళ్లలో..**



**పోరుమామిళ్ల**: ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్టీయూ వజ్రోత్సవ పోస్టర్, 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ అధికారులు కాశయ్య, రత్నస్వామి, ప్రధానోపాధ్యాయులు బాల అంకిరెడ్డి, పద్మనాభరావుతోపాటు ఎస్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు పుల్లయ్య, జయరామిరెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న కమిషనర్ రంగస్వామి

**మైదుకూరు** : మున్సిపాలిటీ పరిధిలోని 9వ సచివాలయం పరిధిలో వలంటీర్‌గా పని చేస్తున్న నరసింహులు గత నెల 26న అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి సచివాలయ ఉద్యోగులు మంగళవారం ఆర్థిక సాయం అందించారు. రూ. 30 వేలను మున్సిపల్ కమిషనర్ రంగస్వామి ద్వారా వలంటీర్ తండ్రి పెద్ద నరసింహులుకు అందించారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ
- ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



దువ్వూరు : పింఛన్ లబ్ధిదారులతో ఎమ్మెల్యే శెట్టిపల్లె రాఘురామిరెడ్డి,



కలసపాడు : పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

**దువ్వూరు** : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చింతకుంట, బుక్కాయపల్లె గ్రామాల్లో వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారుల ఇంటికెళ్లి పింఛన్ల నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుని అవ్వాతాతలకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు అన్నగా, అండగా ఉంటూ నవరత్నాల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.3 వేలు పింఛన్ ఇవ్వడం హర్షణీయమన్నారు. గత ప్రభుత్వంలో అర్హత ఉన్న కూడా పింఛన్లు వచ్చేవి కావని, పింఛన్ మంజూరు కావలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఎవరైతే వారి పార్టీకి అనుకూలంగా ఉన్నారో వారికే పింఛన్లు వచ్చేవన్నారు. జగనన్న సీఎం అయ్యాక పార్టీలు, కులం, మతం చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు ఇస్తున్నారన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో 39 లక్షల మందికి పింఛన్లు వచ్చేవని, ఇప్పుడు 66.32 లక్షల మందికి రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లు అందుతున్నాయన్నారు. ఇప్పుడు ప్రజల వద్దకే పాలన సాగుతోందని, ప్రజలు నిద్ర లేవక ముందే వారి ఇళ్లకు వెళ్లి వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొంది చాలా సంతోషంగా ఉన్నారని, తాను ఎక్కడికెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. మైదుకూరు నియోజకవర్గంలో 35,074 మందికి రూ.10.52 కోట్ల పింఛన్ల సొమ్ము పంపిణీ చేస్తున్నామన్నారు. పేదలకు సహాయం చేయాలని, అండగా నిలబడాలన్న పెద్ద మనసు వైఎస్ జగన్‌ది అని, అలాంటి ముఖ్యమంత్రిని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ ఓబుళకొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోగటం వీరారెడ్డి, సంగన హరినాథరెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఓబుళరెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ ఖాదర్ బాషా, ఎంపీటీసీలు ప్రతాప్‌రెడ్డి, ఖాదర్‌బాషా, బుక్కాయపల్లె, అన్నపుశాస్త్రుల పల్లె సర్పంచ్‌లు చింతకుంట సుబ్బిరెడ్డి, పుత్తా శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీటీసీని పరామర్శించిన ఎమ్మెల్యే**

**దువ్వూరు** : మండలంలోని దాసరిపల్లె గ్రామానికి చెందిన ఎంపీటీసీ నాయినేని సుబ్బరాయుడును ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పరామర్శించారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొంది సుబ్బరాయుడు ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దాసరిపల్లెలోని ఎంపీటీసీ ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నీలాపురం సర్పంచ్ పల్లె రామయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు మహానందిరెడ్డి, మార్రెడ్ల రాజశేఖరరెడ్డి, నాయినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**మీ ఆశీస్సులే జగనన్నకు బలం**

**కలసపాడు** : మీ ఆశీస్సులే జగనన్న బలం, మీ ఆదరాభిమానాలు జగనన్నకు మెండుగా ఉండి దీవించాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాల్లో భాగంగా అవ్వాతాతలకు పెన్షన్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 5150 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని, కొత్తగా 200 పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.3 వేలు చేశారన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో 30 లక్షల పెన్షన్లు ఉంటే.. ప్రస్తుతం 60 లక్షల పెన్షన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో పెన్షన్ రావాలంటే జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాల్సి వచ్చేదని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వలంటీర్ల ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు డి.ఆదిత్యరెడ్డి, పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సూదా రామకృష్ణారెడ్డి, సుదర్శన్, పురుషోత్తంరెడ్డి, చిత్తా రాజశేఖర్‌రెడ్డి, నారాయణయాదవ్, పులివీరారెడ్డి, కొండా దామోదర్‌రెడ్డి, ఎ.వి.భాస్కర్‌రెడ్డి, రాంబాబు, షరీఫ్, ఎంపీడీఓ మహబూబ్‌బీ, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చిన మాట మేరకు పెన్షన్ పెంపు**

**గోపవరం** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పెన్షన్ రూ.3 వేలు చేస్తామని చెప్పిన మాటను నెరవేర్చారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం బ్రాహ్మణపల్లె సచివాలయంలో అవ్వాతాతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ.3 వేలు పెన్షన్ అందజేశారు. గత ప్రభుత్వంలో వృద్ధాప్య పెన్షన్ రావాలంటే జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే వచ్చేవని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వలంటీర్ల ద్వారా పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. జనవరి నెలకు సంబంధించి మండలంలో కొత్తగా 80 పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. నేరుగా వలంటీర్ల ద్వారానే ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కలువాయి లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, పార్టీ నాయకులు కొండారెడ్డి, సి.వెంకటేశ్వర్‌రెడ్డి, గుమ్మడి, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

## ముంపు వాసుల సమస్యలు పరిష్కరించండి



ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు

**అట్లూరు** : సోమశిల రిజర్వాయర్ ముంపు వాసుల సమస్యలు పరిష్కరించాలని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డికి జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. వారు కలసపాడు మండల పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి ముందుగా పుష్పగుచ్ఛం ఇచ్చి, అనంతరం సమస్యలు విన్నవించారు. సోమశిల జలాశయంలో పూర్తి స్థాయి నీరు నిల్వ చేస్తే పలు గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని, ఆ గ్రామస్తులకు నష్టపరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టరు రొండా మల్లికార్జునరెడ్డి, సచివాలయాల మండల కన్వీనరు మణ్యం మల్లికార్జునరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బ్రహ్మారెడ్డి, రాజారెడ్డి పెంచల్‌రెడ్డి, నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీకి యానిమేటర్ల వినతి**

**కలసపాడు** : వెలుగులో పని చేస్తున్న యానిమేటర్ల సమస్యలను పరిష్కరించాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కలసపాడు, పోరుమామిళ్ల, కాశినాయన మండలాల యానిమేటర్లు కలిసి వినతిపత్రం సమర్పించారు. యానిమేటర్లకు ఇచ్చే వేతనాలు వీఓఏ వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని, 3 ఏళ్ల కాలపరిమితిని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ మాట్లాడుతూ యానిమేటర్లకు ఇచ్చే వేతనాలు వీఓఏ వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ద్వాక్రా సంఘాలకు అందజేయడంలో యానిమేటర్లు ముందంజలో ఉన్నారని, పని చేసే వారికి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. దీంతో వీఓఏలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యానిమేటర్లు యేసురత్నం, చంద్రశేఖర్, భాస్కర్, విజయమ్మ, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

**పోరుమామిళ్ల** : కలసపాడుకు వెళ్తున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబును మార్గంమధ్యలోని పోరుమామిళ్లలో ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ అల్లా, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవికుమార్ కలిశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లె నరసింహులు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీడీఓను మార్చాలి**

**గోపవరం** : ఎంపీడీఓ సాయినాయక్‌ను మార్చాలని మండలంలోని సర్పంచ్‌లు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి కాశినాయన మండలానికి వచ్చిన ఎంపీకి సమస్యలు విన్నవించారు. నవంబర్ 27వ తేదీన ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ఆయన అధికారికంగా నిర్వహించే ఏ కార్యక్రమాలు కూడా సర్పంచ్‌లు, పార్టీ నాయకులకు తెలియపరచకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంపై స్పందించిన ఎంపీ తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీకి వినతిపత్రం ఇచ్చిన వారిలో సర్పంచ్‌లు నాగేంద్ర, లక్ష్మీదేవి, కలువాయి లక్ష్మీదేవి, ఎంపీటీసీ సరస్వతి, గోపవరం ఉప సర్పంచ్ సుబ్బయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, పార్టీ నాయకులు మల్లేష్, రవీంద్ర, వెంకటేశ్వర్‌రెడ్డి, సాంబశివారెడ్డి, హరికృష్ణారెడ్డి, రవిచంద్రారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## అమృతానగర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా



భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

**ప్రొద్దుటూరు** : మండలంలోని కొత్తపల్లె పంచాయతీ అమృతానగర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మంగళవారం అమృతానగర్‌లో రూ.20 లక్షల అంచనాతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు అమృతానగర్ వాసులు తమ సమస్యలను విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి కాలువల నిర్మాణాలకు అంచనాలను రూపొందించాలని చెప్పారు. మరో మూడు రోజుల్లో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, సమస్యలపై చర్చించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి, ఆర్‌పీసీపీ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, వార్డు మెంబర్లు హనుమంతురెడ్డి, బాషా, మోషే, తాటి గోపాల్ యాదవ్, లక్ష్మీనారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్లు మేరువ కిశోర్, నందం మల్లేష్, నాయకులు నల్లమల్ల ఓబులేసు, జేష్టాది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఎమ్మెల్యేచే పింఛన్ల పంపిణీ**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేస్తారని ఎంపీడీఓ కె.కుళ్లాయమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొనాలని ఆమె కోరారు.

## మాతా శిశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి



రికార్డులు అందజేస్తున్న డాక్టర్ సంపత్‌కుమార్

**బ్రహ్మంగారిమఠం** : మాతా శిశు సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మంగళవారం మాతా శిశు సంరక్షణ రికార్డులను ఏఎన్‌ఎం, సీహెచ్‌ఓలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణి నుంచి కాన్పు అయ్యే వరకు, తర్వాత పిల్లలకు ఇచ్చే ఇంజెక్షన్‌లు తదితర వివరాలు రికార్డులో నమోదు చేయాలన్నారు. వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పుష్పరాజ్, ఎల్వీ రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్ మాధవనాయుడు, టెక్నీషియన్ రమణ, ఏఎన్‌ఎంలు, సీహెచ్‌ఓలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

**బి.కోడూరు** : మండలంలోని బి.కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బద్వేలు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మల్లేష్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్యసేవలు, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, బీసీజీ వ్యాక్సిన్, లెప్రసీ సర్వే, జగనన్న ఆరోగ్య సురక్ష గురించి డాక్టర్లు వినీత్ కుమార్‌రాజు, ఉదయ్‌కిరణ్‌తో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ చర్చించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి ఏఎన్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, వైద్యసిబ్బందితో సమావేశాలు, ఏఎన్‌సి రిజిస్ట్రేషన్, 108, 104 ప్రాధాన్యత, టీకాల ప్రాధాన్యత తదితర విషయాలపై చర్చించారు. అన్ని లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేసి పీహెచ్‌సీని మంచి స్థానంలో ఉంచాలని తెలిపారు. వైద్యసిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మల్లేష్‌ను వైద్యాధికారులు సన్మానించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ పుష్పాంజలి, సూపర్‌వైజర్లు జాన్‌విలియం, విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్య, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో విద్యారంగ అభివృద్ధికి కృషి



రామమోహన్‌ను సత్కరిస్తున్న కాట్వా నాయకులు, ఉపాధ్యాయులు

**మైదుకూరు** : అన్ని వర్గాల వారి సహకారంతో కాట్వా(కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్) విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తుందని అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు, మేధా విద్యాసంస్థల చైర్మన్ చెన్నంశెట్టి నరసింహులు అన్నారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా ఆర్థిక కార్యదర్శిగా ఎన్నికైన ఉపాధ్యాయుడు గోశెట్టి రామమోహన్‌ను మంగళవారం సాయంత్రం కాట్వా ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసింహులు మాట్లాడుతూ కాపు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అసోసియేషన్ ఏర్పడినా, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. హెడ్మాస్టర్లు ఏవీ రమణయ్య, బండి సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్టీయూ ఆర్థిక కార్యదర్శిగా ఎన్నికైన రామమోహన్ ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రామమోహన్‌ను శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీపీ సుధాకర్ రెడ్డి, కాట్వా జిల్లా నాయకుడు విజయ్ కుమార్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కె.పాలకొండయ్య, బి.కె.సురేష్, వెంకటేశ్వర రాజు, బాలగంగాధర్, పి.సుధాకర్ బాబు, మునెయ్య, సయ్యద్ మీర్‌బాష, రవీంద్రారెడ్డి, ఎన్‌వీ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే



కుష్టు వ్యాధిపై ప్రజలకు వివరిస్తున్న వైద్యాధికారులు

**ప్రొద్దుటూరు క్రైం** : స్థానిక శ్రీనివాసనగర్‌లో డిస్ట్రిక్ పారా మెడికల్ ఆఫీసర్ శివశంకర్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై మంగళవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. శరీరంపై స్పర్శలేని మచ్చలు, కాళ్లు, చేతుల వేళ్లకు స్పర్శ లేకపోవడం తదితర లక్షణాలు ఉంటే వెంటనే ఆస్పత్రికి వెళ్లి చూపించుకోవాలని ఆయన తెలిపారు. కుష్టు వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత క్రమం తప్పకుండా ఆరు నెలల పాటు మందులు వాడితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చన్నారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధిపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శోభారాణి, సీఓ జ్యోతి, ఏఎన్‌ఎం రాధ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల నిరసన



ప్రొద్దుటూరు : రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీలు

**ప్రొద్దుటూరు** : స్థానిక పాత బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి మంగళవారం ఏఐటీయూసీ, సీఐటీయూ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ల నాయకులు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం రాజీవ్ సర్కిల్‌లో రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. యూనియన్ల నాయకులు మాట్లాడుతూ 22 రోజులుగా అంగన్ వాడీలు సమ్మె చేస్తున్నారని తెలిపారు. సమ్మెకు ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి సలీం, కాంగ్రెస్ జిల్లా ప్రతినిధి వెంకటసుబ్బారావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి, రాజి, రాణి, సువార్తమ్మ, సునీత, విజయ, పద్మ, నిర్మల, సుబ్బలక్షుమ్మ, సీఐటీయూ నాయకులు సత్యనారాయణ, శేఖర్, రాఘవ, చంటి, రవి, సృజన సామాజిక చైతన్య వేదిక కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పోరుమామిళ్ల**: పోరుమామిళ్లలో జరిగిన అంగన్‌వాడీల ఆందోళన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు భైరవప్రసాద్, అంగన్‌వాడీ యూనియన్ నేతలు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష

- వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ అనిల్‌కుమార్



వైద్యాధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ అనిల్‌కుమార్

**చాపాడు** : గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అన్ని రకాలైన వైద్యసేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని అల్లాడుపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 1.40కోట్ల మందికి వైద్యం అందిస్తున్నారని చెప్పారు. తొలి విడతలో 2.10కోట్ల మందికి ప్రాథమిక చికిత్స అందించామన్నారు. ఏ ఒక్క అధికారి గాని, సిబ్బంది గాని నిర్లక్ష్యంగా ఉండకూడదని, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల అధ్యక్షుడు తెలిదేల లక్ష్మయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి, జాస్ నిర్వహణ ప్రత్యేకాధికారి మనోరమ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మల్లేషు, ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు, వైద్యాధికారులు రాజేష్‌కుమార్, శ్రీవాణి, కావ్యమాధురి, సర్పంచ్ కిషోర్‌కుమార్‌రెడ్డి, సీహెచ్‌ఓ మహాదేవయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి రాఘవయ్య, ఆశ నోడల్ పర్సన్ సుకన్య తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**మైదుకూరు** : మైదుకూరు మున్సిపాలిటీలోని 5వ వార్డుకు చెందిన సయ్యద్ మహమ్మద్ గౌస్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందిన ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో మంగళవారం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అందించారు. మహమ్మద్ గౌస్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఈయనకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.3.50 లక్షల చెక్కును ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

### అందరికీ రేషన్ అందించాలి



రేషన్ పంపిణీపై సూచనలు ఇస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

**ప్రొద్దుటూరు** : కార్డుదారులందరికీ రేషన్ అందించాల్సిన బాధ్యత ఎండీయూ ఆపరేటర్లపై ఉందని జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని అమృతానగర్, ఆంధ్రకేసరి రోడ్డు, సుబ్బిరెడ్డికొట్టాలు, పెద్దశెట్టిపల్లె గ్రామాల్లో మంగళవారం ఆయన రేషన్ పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండీయూ ఆపరేటర్లతో మాట్లాడుతూ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు బియ్యం పంపిణీ చేయాలని, రేషన్‌కార్డు ఉన్న ఏ ఒక్కరూ తమకు రేసన్ అందలేని ఫిర్యాదు చేయకూడదన్నారు. కచ్చితంగా తూకాలు ఉండాలని సూచించారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ నజీర్ అహ్మద్, డిప్యూటీ తహసీల్దార్ సుదర్శన్ ఉన్నారు.

### నేడు దువ్వూరులో 'జగనన్నకు చెబుదాం'

**దువ్వూరు** : దువ్వూరు ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, తహసీల్దార్ రమకుమారి తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ విజయరామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### కమ్యూనిస్టు నేత బర్ధన్‌కు నివాళి



బర్ధన్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

**పోరుమామిళ్ల** : కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన ఏబీ బర్ధన్ 8వ వర్ధంతిని మంగళవారం పోరుమామిళ్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, మస్తాన్, ఏరియా నాయకులు రమణ, కేశవ, చెన్నయ్య, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు వైద్య శిబిరం

**చాపాడు** : మండలంలోని చియ్యపాడు గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి రాజేష్‌కుమార్ తెలిపారు. గ్రామంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేయటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

### రేపు విద్యుత్ అదాలత్

**పోరుమామిళ్ల** : పోరుమామిళ్ల విద్యుత్ శాఖ కార్యాలయంలో గురువారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏఈఈ వెంకట మహేష్ తెలిపారు. డీఈఈ నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి. కోడూరు సెక్షన్లకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కోసం పాల్గొనాలని ఆయన కోరారు.

### ఉపాధ్యాయుడికి సన్మానం



**ప్రొద్దుటూరు కల్చరల్** : దస్తగిరిపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు ఎ.పెంచలయ్యను మంగళవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీవీ రవీంద్రుడు మాట్లాడుతూ 2023 సంవత్సరంలో ఉపాధ్యాయుడు పెంచలయ్య ఒక్క రోజు కూడా పాఠశాలకు సెలవు పెట్టకుండా విధులకు హాజరు కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండారెడ్డి, గుర్రప్ప, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధులకు పండ్లు పంపిణీ

**చాపాడు** : మండలంలోని పల్లవోలు వద్ద గల శ్రీకాశినాయన వృద్ధాశ్రమంలో మంగళవారం నక్కలదిన్నెకు చెందిన నాగిరెడ్డి, యశోద దంపతులు వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. దివంగత రామకృష్ణారెడ్డి సతీమణి జయమ్మ 12వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించారు.